# ఇక్కడ అంతా ఓపెనే...

2 లో

## అధికారుల సాక్షిగా జిరాక్స్ "కాపీలు"


-ఓపెన్ పరీక్షలలో బయటి వ్యక్తుల హల్చల్,,,
-మన్నూరు సెంటర్‌లో జిరాక్సుల వ్యాపారం,,,
-చోద్యం చూస్తున్న అధికారులు,,,
-ఓపెన్ అంటే అంతే అంటూ నిర్లక్ష్యం,,,
-ఫిర్యాదు చేసినా స్పందించని విద్యాశాఖ అధికారులు,,,



ఏవైనా పత్రాలను జిరాక్స్ చేస్తున్నందుకు జిరాక్స్ సెంటర్లను ఉపయోగిస్తాం. అయితే రాజంపేటలోని ఓపెన్ పరీక్షలు జరుగుతున్న సెంటర్ల దగ్గర క్వశ్చన్ పేపర్లు, ఆన్సర్ షీట్లు జిరాక్స్లు చేసి దర్జాగా పరీక్షలలో కాపీలు కొట్టుకోమని అందిస్తున్నారు. పచ్చిగా చెప్పాలంటే సంబంధిత అధికారుల సాక్షిగా జిరాక్స్ "కాపీలు"మొదటి రోజున జిరాక్స్ సెంటర్ల యజమానులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.

18వ వసంతంలోకి
సూర్య
అన్నమయ్య
మంగళవారం 4 మార్చి 2025 : పేజీలు 8

# అక్రమ వస్త్ర దుకాణాలపై అంత ప్రేమెందుకు?



Ref.No.B/ 198 /2011

Tahsildar Office, Sidhout.
Dated: 02.11.2018.

ENDORSEMENT

Sub:- Court cases – YSR District – Rajampet Division.– Sidhout Mandal – Peddapalli (V) – Smt Meruva Narasamma, W/o Meruva Venkata Ramana filed W.P.No.20073/2011 – Encroachments noticed in Sy.No.936-A of Peddapalli village, Sidhout Mandal – Notice issued – Explanation – Called for – Submitted – Regarding.

Ref:- 1. Legal notice received from the Advocate dt.16.10.2018.
2. Adverse news published in Sakshi District Edition dt.18.10.2018.
3. Instructions of the RDO, Rajampet dt.18.10.2018.
4. This office notice ref.No.B/198/2011, dt.20.10.2018.
5. Explanation of Smt M. Sri Lakshmi & Smt Meruva Subbamma on 29.10.2018.
6. Explanation of Smt M. Narasamma, Smt M. Padmavatai & Smt M. Lakshmi Devi dt.30.10.2018.

-ooOoo-

In the reference 1st cited, an adverse news item has been published in Sakshi District Edition on 18.10.2018 stating that "PRABHUTHWA STHALAM KABJA, CHODYAM CHOOSTHUNNA ADHIKARULU" wherein published that the land in Sy.No.936-A ext 0.70 cents of Peddapalli (V), Sidhout Mandal has been encroached by others.

The MRI and VRO concerned who enquired into the matter have reported that the following individuals are encroached the Government land in Sy.No.936/A ext 0.03 cents and during the enquiry they produced a Hon'ble High Court Judgement copies in W.P.No.20073/2011 and Sy.No.22287/2011.

| Sl. No. | Name of the encroacher | Sy.No. | Extent | Remarks |
|---|---|---|---|---|
| 1 | Smt Meruva Narasamma, W/o Venkata Ramana | 936/A | 0.03 | Already constructed basements and constructed a shed. |
| 2 | Smt Meruva Padmavathi, W/o Chandra Sekhar. | 936/A | 0.03 | Already constructed basements and constructed a shed. |
| 3 | Smt Meruva Lakshmi Devi, W/o Venkatesh | 936/A | 0.03 | Constructed a shed. |
| 4 | Smt Meruva Sri Lakshmi, W/o Sreenivasulu | 936/A | 0.03 | Constructed a shed. |
| 5 | Smt Meruva Subbamma, W/o Subbaramaiah | 936/A | 0.03 | Constructed a shed. |

Hence a notice has been issued to all the above encroachers to submit their explanations on the above lapses within 15 days from the date of receipt of the notice vide reference 4th cited. Copy served on all the individuals on 21.10.2018.

RTI



-పేదలకు ఒక చట్టం..
పెద్దలకు ఒక చట్టమా
-కోట్ల రూపాయలు వ్యాపారం చేసే వారికి నిబంధనలు వర్తించావా?
-అక్రమ నిర్మాణాలపై చర్యలు లేవా?
-అధికారులే సహకరిస్తున్నారా?
-జాతీయ రహదారిలో ఉన్న అక్రమాలు కనిపించవా?

2 లో

పేదలు చిన్న తప్పు చేస్తే చాలు ఎక్కడ లేని నిబంధనలు గుర్తుకు వచ్చే అధికారులకు నాయకుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ళ పట్టాల పేరుతో స్థలాలు తీసుకొని పెద్ద పెద్ద నిర్మాణాలతో భారీ వస్త్రదుకాణాలు ఏర్పాటుచేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు, అనుమతులు తీసుకున్నా రవితేజ రాజా ది గ్రేట్ సినిమాలో డైలాగ్‌లాగ ఏమోసార్ నాకుకనిపించదు అనేలా అధికారులు వ్యవహరిస్తున్నారు.

# వన్యప్రాణులకు హాని కలిగించవద్దు




2 లో

# పట్టా ఒక చోట నిర్మాణాలు మరో చోటా?

-దళితులకు న్యాయం చేసే పార్టీ మాది

-దళితులను అడ్డం పెట్టుకొని దోచుకునే పార్టీ మీది,,,,




-ఎంఎల్ఏ బినామీల సంగతి త్వరలోనే తెలుతుంది,,,
-ఫిర్యాదులు చేస్తే దళిత వ్యతిరేకి అవుతారా?

2 లో

# వైసిపి దౌర్జన్యాలకు కౌంట్ డౌన్ మొదలు

- బెదిరించడం వైసిపి నాయకులకు వెన్నతో పెట్టిన విద్య,,,,
- ఆకేపాడు ప్రాంతం లోని భూ కబ్జాల సంగతేంటి?



- అక్రమాలు బయట పెడితే బెదిరింపులా?
-టిడిపి నాయకుడిని బెదిరిస్తే ఊరుకుంటామా?
-వైసిపి నాయకులపై మేడా విజయ శేఖర్ రెడ్డి ఫైర్

2 లో

# ఇక్కడ అంతా ఓపెనే...

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
సోమవారం నాడు నేటి దినపత్రిక సూర్య పత్రికలో స్పష్టంగా రాజంపేటలో జరుగుతున్న ఓపేన్ పరీక్షల బాగోతాన్ని బహిర్గతం చేసిన కాసులకు కక్కుర్తి పడిన కొందరు అధికారులు, పరీక్షల పేరుతో విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తూ కోట్లు గడుస్తున్న మధ్యవర్తులు ఎవరేమనుకుంటే మనకేంటి తాము పాస్ గ్యారంటీ పేరుతో తీసుకున్న సొమ్ము న్యాయం చేయాలని ఉద్దేశంతో మొదటి రోజున జిరాక్స్ కాపీలతో జోరుగా ఓపెన్ పరీక్షలలో చూసి కాపీ కొట్టే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఎందుకు సాక్షులుగా ఉత్సవ విగ్రహాలుగా ఉన్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తూ, బయట వ్యక్తులు జిరాక్స్ సెంటర్ల నుండి కాపీల రూపంలో హల్ చల్ చేస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వం నుండి జీతాలు చూసుకుంటూ విద్యా వ్యవస్థను కాపాడవలసిన అధికారులే నిర్లక్ష్యంగా ఓపెన్ పరీక్షలకు సహకరిస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి చూసి రాతలు రాసే పరీక్షల కోసం అధికారులు ఏదో చేస్తున్నట్టు పైపై హంగామా చేస్తూ మాస్ కాపీయింగ్ కి పూర్తిగా సహకరిస్తున్నారని సోమవారం నాడు జరిగిన పరీక్షలోనే స్పష్టంగా అర్థమైందని పలువురు తెలియజేస్తున్నారు.

**ఒక సెంటర్లో స్ట్రిక్ట్,,, రెండు సెంటర్లలో పట్,,,**

రాజంపేట కేంద్రంగా ఓపెన్ పరీక్షలు మూడు సెంటర్లలో జరుగుతుంటే మన్నూరు హై స్కూల్ జరుగుతున్న పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్నా, మిగిలిన రెండు సెంటర్లలో మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎలాగైనా ప్రతి ఒక్కరిని పస్ చేయించాలనే ఉద్దేశంతో సామ దాన దండోపాయాలను ఉపయోగించి ఓపెన్ పరీక్షల ద్వారా లాభం పొందేవారు అధికారులను మాయ చేసి కూడా మాస్ కాపీయింగ్ జరిపిస్తూ ఓపెన్ పరీక్షలను ఓపెన్ గానే జిరాక్స్ కాపీలతో జోరుగా కొనసాగిస్తున్నారు. మరి అధికారులు విద్యావ్యవస్థకు సంబంధించి ఎంతో ముఖ్యమైన పరీక్షల ఘట్టాన్ని పకడ్బందీగా ఇప్పటికైనా నిర్వహిస్తారో లేక తూతూ మంత్రంగా హంగామా చేసి ఓపెన్ పరీక్షల కాలేజీల యజమానుల కాసుల పంటకు సహకరిస్తారో వేచి చూడాలి,,,

# వన్యప్రాణులకు హాని కలిగించవద్దు

**సిద్ధవటం మేజర్ న్యూస్:**
మండలంలోని లంకమల్ల అటవీ ప్రాంతం సిద్ధవటం ఫారెస్ట్ బీట్ కపర్దీశ్వరకోన అటవీ ప్రాంతంలో ప్రపంచవన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా నలంద హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ వన్యప్రాణులకు ఈ భూమి మీద స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని వన్యప్రాణుల సంరక్షణ కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని వన్య ప్రాణులకు ముప్పు వాటిల్లే కార్యక్రమాలు చేయకూడదని గ్రామంలో వన్యప్రాణి కనబడితే మాకు వెంటనే సమాచారం తెలపాలని హాని చేయకూడదని లంకమల్ల అటవీ ప్రాంతమైన కొండ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం వల్ల వన్నె ప్రాణులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని సంరక్షణకై ప్రతి ఒక్కరూ అటవీ ప్రాంతం పచ్చ తోరణం గా ఉండే విధంగా తోడ్పడాలని, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య, అటవీ శాఖ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వైసిపి దౌర్జన్యాలకు కౌంట్ డౌన్ మొదలు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్బీ వైసిపి దౌర్జన్యాలకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని, అక్రమ భూకబ్జాలపై ఫిర్యాదు చేసిన వారిపై, చర్యలు తీసుకున్న అధికారులపై వైసీపీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారంటే వారికి ఇలాంటి పనులు వెన్నతో పెట్టిన విద్య అని, అందుకే ప్రభుత్వ భూములు ఇష్టారాజ్యంగా దోచుకుని కోట్లకు పడగెత్తారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి వైసీపీ నాయకుల పై ఫైరయ్యారు. సోమవారం మేడా విజయ శేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకుల విష సంస్కృతికి రాజంపేటలో సమూహంగ ప్రక్షాళన చేసే దిశగా టిడిపి పార్టీ చర్యలు తీసుకుంటుందని,మీ దౌర్జన్యాలు ఎదుర్కోవడానికి ఏ సెకండ్ ఏ నిమిషమైనా మేము రెడీ అని,బెదిరింపులు చేయడం మీ సంగతి తెలుస్దాం అనడం అమర్నాథ్ రెడ్డి మరియు అతని అనుచరులకు నిత్య అలవాటుగా మారిందని ,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.గత 15 సంవత్సరాలు నుండి ఆకేపాడు చుట్టుపక్క ప్రాంతంలో భీంకరమైన దౌర్జన్యాలు జరిగాయని,కూటమి ప్రభుత్వం రావడంతో ఈరోజు అక్రమాలన్నీ బయటికి వస్తున్నాయని, ఆకేపాటీ ఎస్టేట్లో ఉన్న ప్రభుత్వ భూములు అన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, భూ కబ్జాల పై పిటిషన్ వేసే వారి మీద మరియు విచారణ చేయించే అధికారుల మీద కూడా మాతో పెట్టుకోవద్దు, మాతో పెట్టుకుంటే మీ అంతు చూస్తాం అంటూ బెదిరింపులు దిగడం, మీరు తప్పు చేస్తున్నారు కాబట్టి మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య మీ మీద కొన్ని అభియోగాలు మోపారని ,రాజీనామా చేయాలి కూడా అని అడిగారు అది తప్పా ఆని ఆయన ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే మీరు ఎన్ని రకాల బెదిరింపులకు దిగుతున్నారు అంటే ఏ రకమైన విష సంస్కృతి పాటిస్తున్నారో అర్థం అవుతుందని,వేల మంది గా రోడ్లమీదకి వస్తాం టిడిపి పార్టీలో కలిసికట్టుగా ఉండాదని చెప్పడానికే ఈ ప్రెస్ మీట్ అని హెచ్చరించారు.చంద్రబాబు నాయుడు రాజీనామా చేయాలి, లోకేష్ రాజీనామా చేయాలని మీరు మాట్లాడవచ్చు కానీ మా నాయకుడు మాట్లాడితే బెదిరిస్తారా అని ప్రశ్నించారు.60 మందికి పైగా ఎమ్మెల్యే అభ్యర్థులను మొన్న జరిగిన ఎలక్షన్లో ఒక నియోజకవర్గం నుండి ఇంకో నియోజకవర్గానికి తీసుకొచ్చి పెట్టిన ఘనత పులివెందుల ఎమ్మెల్యేకే దక్కుతుందని,ఈరోజు పోసాని జైలుకి పోతున్న అమర్నాథ్ రెడ్డి మీద భూకబ్జా బయటికి తీస్తున్న వల్లభనేని వంశీ మీద కేసులు పెడుతున్న దానికి సాక్షాధారాలు ఉన్నాయని పెడుతున్నారనీ,తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, మేము ఒక కోటి మంది కార్యకర్తలు ఉన్న పార్టీ అని,ఏ విషయమైనా పబ్లిక్ గా పది మంది మాట్లాడుకోవడమే రాజకీయం అని,గన్నే సుబ్బ నరసయ్య ఒక ఇండిజువల్ పర్సన్ కాదు రాజంపేట టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు అని, గన్నే సుబ్బ నరసయ్యకు ఏమి జరిగినా అంత సులువుగా వదిలిపెట్టం అని, టీడీపీ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త అతనితో ఉంటాం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరియు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీసర్పంచ్ జంబు సూర్య నారాయణ, తెలుగు యువత రాజంపేట పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయ నాయుడు,చందా సుబ్రహ్మణ్యం,కనాకుర్తి వెంకటయ్య, టిడిపి దళిత నాయకుడు సాతపల్లి వెంకీ, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య,టీడీపీ పార్టీ నాయకులు కొండయ్య,బాలిపోగు సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టా ఒక చోట... నిర్మాణాలు మరో చోటా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పట్టా తీసుకునేది ఒకచోట, అవి అడ్డం పెట్టుకొని వైసిపి నాయకులు విలువైన భూములను టార్గెట్ గా చేసుకొని నిర్మాణాలు చేసే మరోచోటనా అని తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ అక్కదారిలో విలువైన భూములు దోచుకోవాలని, అధికారం అడ్డం పెట్టుకొని, అధికారులను చేతులో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించి దోచుకున్నది కాక ఆ దోపిడీని ఫిర్యాదు చేసిన రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షునిపై అసత్య ఆరోపణలు చేస్తున్న వైసీపీ నాయకులకు అతి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని వారు తెలియజేశారు. చేసిన పాపాలు బయటపడుతుండటంతో గన్నే సుబ్బ నరసయ్య నాయుడు పై బుదద చల్లే వ్యాఖ్యలు చేస్తున్నారని, గన్నేసుబ్బ నరసయ్య నాయుడు ఎప్పటినుంచో మాకు సుపరిచితుడు అన్ని విషయాల్లో దళితులకు వెన్నుదన్నుగా ఉంటాడని, ఈరోజు దళితులను అడ్డం పెట్టుకొని వైఎస్ఆర్సిపి నాయకులు రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమరనాథరెడ్డి తాను చేసిన అక్రమాలు కబ్జాలను బహిర్గతం అయిన కారణంగా తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దళితులను అడ్డం పెట్టుకొని తన ఆస్తులు కాపాడుకోవాలని చూస్తున్నాడన్నారు. దళిత సోదరులారా అమర్నాథరెడ్డి వేసే రాజకీయ ఎత్తుగడలో దళితులను పావులుగా వాడుకొని తన రాజకీయ పబ్బంగడు పుకోవాలని చూస్తున్నాడనీ, వారిని నమ్ముకుని ఎంతమంది రాజంపేట నియోజకవర్గంలో దళితులు బాగుపడ్డారో చెప్పాలని, అదే దళితులను అడ్డం పెట్టుకొని వందల కోట్లకు పడగలెత్తారని వారు తెలియజేశారు.కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ అయిన అమర్నాథరెడ్డి భూ దోపిడీ ఆధారాలతో నిరూపణ అయిందని, తన అవినీతి బాగోతాలు ఆకేపాడు నుంచి విజయవాడ వరకు రాష్ట్రమంతా కోడైకూస్తున్న సమయంలో ఎమ్మెల్యే చేసిన తప్పులను కప్పిపుచ్చుకోలేక, తన అనుచరుడైన మిట్టమీదపల్లె గ్రామ పొలంలోని సర్వే నెంబర్ : 1077/3 లో అనుభవ సర్టిఫికెట్లు తీసుకొని ఆ సర్వే నెంబర్ పై 33 మందికి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించి, ఆ డాక్యుమెంట్లు ఆధారంగా రాజంపేట పొలం సర్వే నంబరు: 1584 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎమ్మెల్యే లబ్ధిపొంది,దళితులపై రుద్దడం సిగ్గుచేటను వారు తెలియజేశారు. ఇలాంటివి కప్పిపుచ్చుకోవడం కోసమే గన్నే సుబ్బనరసయ్య నాయుడు పై బుదద చల్లే ప్రయత్నంలో దళితులను వాడుకోవడం దారుణమని, మాకు దళితులకు భూమి తిరిగి ఇచ్చే దమ్ము ఉంది, మీకు దమ్ముంటే దళితులను అడ్డం పెట్టుకొని దోచుకున్న భూములను దళితులకు ఇస్తారా అని వారి ప్రశ్నించారు.అమర్నాథ్ రెడ్డి భూ ఆక్రమణలు ఆధారాలతో బయటపడ్డ కారణంగా ఎమ్మెల్యే పదవికి నువ్వు అనర్హుడవని రాజీనామా చేయమని,లేనిచో ఎమ్మెల్యే పై అనర్హత వేటు తప్పదని హెచ్చరించారు. నిజాయితీ కలిగిన తెలుగుదేశం పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. దగ్గరలోనే దళిత సోదరుల ఉసురు తగిలి ఎమ్మెల్యే పదవిపోవడం ఖాయం అని దళితనాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మందా శ్రీను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, కొల్లవారిపల్లె సర్పంచ్ మహేష్, ఎంపీటీసీ సురేష్, మలగాసి శంకరయ్య, కొమ్మువారి పల్లి అరుంధతి వాడ రామ్మోహన్, కత్తి మణి తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ వస్త్ర దుకాణాలపై అంత ప్రేమెందుకు?

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**
అది జాతీయ రహదారి,అటు వైపు రైలు దారి,మధ్యలో విలువైన స్థలాలు.వ్యాపారం కు అనువైన ప్రాంతం.ఇదే అదను గా ఆ ప్రాంతం లో స్థలాలు ఏర్పాటు చేసుకోవడం,అక్కడ గృహాలకు బదులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నారు.సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామం పెద్దపల్లి రెవిన్యూ గ్రామంలో సర్వే 936/ఏ లో బినామీ పేర్లతో కోట్ల రూపాయల విలువైన భూములు స్వాహా చేశారు.పట్టా ఇచ్చింది 2సెంట్లు అయితే భవనాలు నిర్మించింది మాత్రం 30సెంట్ల లో.గతం లో ఫిర్యాదులు అందిన సమయంలో అధికారులు నానా హంగామా చేసి నోటీసులు ఇచ్చి చేతులు ధులుపుకున్నారు.అయితే ఆ సమయంలో ఆక్రమణ దారులకు అండగా ప్రభుత్వ పెద్దలు ,నాయకులు ఉండడం తో ఏమి చెయ్యలేక అధికారులు చేతులెత్తేశారు.

**అనుమతులలో అన్ని అవకతవకలే,,,,**

మాధవరం ప్రాంతంలో భారీ వస్త్ర దుకాణాల నిర్మాణాలలో అనుమతులు అన్ని అవకతవకలేనని ఇప్పటికే అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. అయితే అధికారులు ఇచ్చిన నోటీసులతో కోర్టుకు వెళ్ళిన వారు కూడా పట్టాలను సాగుగా చూసి స్టేట్ తెచ్చుకున్నారు కానీ ఆ పట్టాలలో ఇచ్చిన భూమి విస్తీర్ణానికి వీరు నిర్మించిన భవనాలకు అసలు పొంతనే లేదని ఫిర్యాదు దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీఎస్టీ కోసం ఇచ్చిన అడ్రస్ లు కూడా తప్పేనని, జిఎస్టి అధికారులు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే వస్త్ర దుకాణాల యజమానులు అధికారులను ఎలా మాయ చేస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కోర్టు ఆర్డర్లు, ప్రభుత్వం నిబంధనలు, అనుమతులు అన్ని సమగ్రంగా పరిశీలిస్తే భారీ భూభాగవతం, కోట్ల రూపాయల అవకతవకులు, నిబంధనలకు విరుద్ధంగా భవనాల నిర్మాణం, బినామీ పేర్లతో భూముల వ్యవహారం బయటకు వస్తుందని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ రహదారిపై మాధవరం ప్రాంతంలో నిర్మించిన భారీ వస్త్ర దుకాణాలపై దర్యాప్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మదనపల్లెను జిల్లాగా ప్రకటించి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలి


– 25 ఏళ్లుగా అసంపూర్తిగా వున్న ఆటోనగర్ పూర్తి చేయాలి – అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో గడిచిన 25 ఏళ్లుగా పెండింగులో వున్న ఆటోనగరను పూరి చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోరారు.సోమవారం జరిగిన బడ్జెట్ శాసనసభ సమావేశాల్లో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఆటో నగర్ విషయంలో ఏపిఐఐసి డిపార్ట్మెంటుకు ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.ఆటోనగరలో నెలకొన్న భూసేకరణ కోర్టు కేసును పరిష్కారం చేయాలన్నారు.మదనపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు.ఇది నియోజకవర్గ ప్రజల చిరకాలం స్వప్నమని పేర్కొన్నారు.1860 నుండే మదనపల్లి పరిపాలన రాజధానిగా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు.నేడు మదనపల్లి పట్టణంలో రెండు లక్షలు జనాభా కలిగి ఉందన్నారు.ఈ నేపథ్యంలో రోడ్లు విస్తరణ చాలా అవసరం ఉందని,కావున ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మదనపల్లి నుండి రామసముద్రం నిమ్మనపల్లి మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు చాలా అవసరం ఉందని మంజూరు చేయాలని కోరారు. మదనపల్లి పరిసర ప్రాంతాల్లో గల డికెటి భూములు పరిరక్షణకు ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. మదనపల్లికి ఇరువైపులా కర్ణాటక రాజధాని బెంగుళూరు,తమిళనాడు రాజధాని చెన్నై ఉందని ఈ నేపథ్యంలో మదనపల్లిలో వంద ఎకరాల్లో ఐటి కారిడార్ అభివృద్ధి చేసే దిశగా మంత్రి దృష్టి సారించాలని కోరడం జరిగింది.అదే విధంగా నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.


# తెలుగుదేశం పార్టీలో అలుపెరగని శ్రామికుడు డ్యాన్స్ రెడ్డెప్ప

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబు – పార్టీ నాయకులు,మిత్రుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం నాయకులు,1వ వార్డు అధ్యక్షులు డ్యాన్స్ రెడ్డెప్ప పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి అమ్మచెరువు మిట్ట నందు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యేకి పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కేక్ కట్ చేసి డాన్స్ రెడ్డెన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ డాన్స్ రెడ్డెన్న పార్టీ అభివృద్ధికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియడారు. ఆయనకు దేవదేవుడైన కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులు నిండుగా మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని,ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తూ పార్టీకి ఇదే విధంగా సేవలు అందించాలని కోరారు.డాన్స్ రెడ్డెన్న మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తన ఆహ్వానాన్ని మన్నించి పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి హాజరైన పార్టీ కార్యకర్తలు,నాయకులకు శ్రేణులకు ధన్యవాదాలు చెప్పారు.మీ అందరి అభిమానం ఇదేవిధంగా మున్ముందు కొనసాగించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బెల్లే రెడ్డి ప్రసాద్,కంచర్ల మల్లికార్జున నాయుడు, వేమయ్య, ఖాసీం, ప్రభాకర్, గత్తికొండత్యాగరాజు,కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో 5జి,6జి వైర్‌లెస్ టెక్నాలజీపై అతిథి ఉపన్యాసం




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు సోమవారం 5జి 6జి వైర్‌లెస్ టెక్నాలజీపై ఈసీఈ విభాగంచే అతిథి ఉపన్యాసం నిర్వహిం చింది. ఇందులో భాగంగాడైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి వైర్‌లెస్‌కమ్యూనికేషన్‌పైతన అభిప్రాయాలను పంచుకున్నారు. మణిపాల్ విశ్వవిద్యాలయం నుండి అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవిల్లా దిల్లీ 5జి 6జి కమ్యూనికేషన్ గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం 5జి,6జిటెక్నాలజీలుసాంకేతికంగా ప్రాధా న్యతకలిగిఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు, ఈసీఈ హెడ్ డాక్టర్ కె.వి.వర ప్రసాద్ ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థంగా 500 మందికి అన్నదానం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరుపట్టణానికి చెందిన జర్రిపోతుల వెంకటరమణ 15 సంవత్సరాల క్రితం మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అతని మిత్రుడు బిర్యానీ సెంటర్ అధినేత షంషేర్ 15 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బాల్యదశ మించితనకుఎంతోఅన్యోన్యంగా ఉండేవాడని ఆయన మృతి బాధాకరమైన సందర్భంలో అతనిజ్ఞాపకాలుగాప్రత్యేకఅన్నదాన కార్యక్రమాన్నిపేదలకుఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా మిత్రుడి జ్ఞాపకార్థంతో బిర్యాని కలర్ రైస్ మాంసాహారం ఏర్పాటు చేశామని టోల్ గేట్ నడిబొడ్డున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు షంషేర్ తెలిపారు.

# చెత్త దెబ్బలను తొలగించాలని కమిషనర్‌కు వినతి




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి మున్సిపాలిటీ 22వ వార్డులో ఇండ్లమధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశాలలో చెత్తను వేస్తున్నారని దీనివల్ల ప్రజలు వ్యాధుల బారి నపడుతున్నారని22వవార్డు నివాసి, న్యాయవాదిహుమాయూన్ భాష మున్సిపల్ కమి షనర్ కు విజ్ఞప్తి చేశారు. వార్డులో నివాసం ఉంటున్న ప్రజలు కొంత మంది ఇల్లు కట్టకుండా వదిలేయడంతో చుట్టుపక్కల ఉండే కొంతమంది వ్యక్తులు వ్యర్థాలను ఖాళీ ప్రదేశాల్లో వేస్తున్నారు. కాళీ జాగా కనపడితే చాలు ఇచ్చల విడిగా చెత్తను పారబోస్తు న్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు చర్య తీసుకోవాలని 22వ వార్డు ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై న్యాయవాది ఎస్ హుమాయూన్ భాష మాట్లాడుతూ చుట్టూ పక్కల ఇల్లు మధ్యలో ఖాళీ ప్లేస్ కనబడితే చాలు గృహాలలో ఉండే వ్యర్థ పదార్థాలు ఖాళీ ప్లేస్ లో వేస్తున్నారు. కూత వేటు దూరంలో సచివాలయం ఉన్నప్పటికీ ఎన్నిసార్లు మొరపెట్టినా సచివాలయం సిబ్బంది పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. మున్సిపాలిటీ చెత్త బండి వచ్చేనపటికి వాటిలో వేయకుండా ఇంట్లో పారబోసే నీటితో సహా ఖాళీ ప్లేస్ లో వేసి అనారోగ్యాలకు స్థానికులు గురి అవుతున్నారు.మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న సమస్య తీరలేదు అని వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఈ సమస్యపై దృష్టి సారించి ఇండ్ల మధ్యలో ఉన్న చెత్తకుప్పలను ఎత్తివేసి ప్రజలఆరోగ్యాలనుకాపాడాలని22వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ 83,825 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంతభరోసానిస్తోందన్నారుపేదల ఆరోగ్య సమస్యలనుపరిష్కరించడానికిరాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూప్రజలవెన్నంటి ఉంటు ందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతిఒక్కరుసహకరించాలన్నారు.ఈ సందర్భంగాచిత్తూరుజిల్లా,కలకడమండలం, ఎర్రయ్యగారిపల్లెకుచెందినమండపల్లి ఈశ్వరయ్య కు 83,825రూపాయలచెక్కును అందజేశారు



ప్రకటన

అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం నూలివీడు గ్రామం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం ను దేవదాయ చట్టం 30/87 ప్రకారం పబ్లికేషన్ మరియు రిజిస్ట్రేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల అన్నమయ్య జిల్లా రాయచోటిలో గల దేవదాయ శాఖ జిల్లా అధికారికి లిఖితపూర్వకంగా అభ్యంతరాలు తెలియజేయగలరని శ్రీ సి. శివయ్య ఇన్స్పెక్టర్, కడప వారు ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

# 20 మంది మిట్స్ విద్యార్థులకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీ పంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ప్రతిష్టాత్మకమైన సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద 20 మందిఏం.సి.ఏవిద్యార్థు లకు స్కాలర్‌షిప్‌లు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ప్రతిభని దృష్టిలో ఉంచుకొని అర్హులైన విద్యార్థులను వారి విద్యా ప్రయాణంలో ఆదుకోవడానికి ఆర్థిక సహాయంను అందిం చినట్లు ఆయన అన్నారు. విద్యార్థికి కనీసం రూ.9,000 నుండి గరిష్టంగా రూ.14,400 వరకు ఈ స్కాలర్‌షిప్స్ లభించాయని ఆయన అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించినందుకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్‌కు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేసి విద్యార్థులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# భానుడు భగభగ - రాజంపేట విలవిల

### - ఉదయం 10 గంటల నుంచి చరచర - బయటికి రాలేని పరిస్థితిలో ప్రజలు



**రాజంపేట రూరల్ , మేజర్ న్యూస్ :** ప్రతి ఏడాది ఏప్రిల్ , మే నెలలో వచ్చే వేసవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి మధ్యం తరం నుంచే ప్రారంభమైంది. ఉదయం భానుడు భగభగమంటూ అగ్నిగుండం గా మారి చమటలు పుట్టిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు బానుడు భగభగలకు జనం భయపడిపోతున్నారు. ఇంటిలో ఉన్న, వీధిలో ఉన్న వాతావరణం ఒకేలా ఉండడంతో మలమల మాడిపోతున్నారు. ఉక్క పూతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోహిణి కార్తెను తలపించేలా ఎండలు కాస్తుండడంతో వరుణ దేవుడా కరుణ చూపేది ఎప్పుడు అంటూ ప్రజలు వేడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రాజెక్టులు తెగిపోయి చుట్టుపక్కల చెరువుల్లో , కాలువల్లో నీరు లేక భూమిలో నీటి శాతం ఇంకిపోవడంతో వేడి సెగలు చెమటలుపుట్టిస్తున్నాయి. ఫిబ్రవరి మధ్యం తరం నుంచే పగటి ఉష్ణోగ్రతలు 37 డిగ్రీలు, 38 డిగ్రీలకు చేరుతున్నాయి. మార్చి ప్రారంభం నుంచి 40 డిగ్రీలు కూడా ఎండలు కాస్తున్నాయి . దీంతో జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇళ్లల్లో ఉన్న వస్తువుల సైతం వేడెక్కుతున్నాయి. ఫ్యాన్ లు తిరుగుతున్న, ఏసీలు వేసుకున్న చెమటలు ఆగడం లేదు. ఇది ఇలా ఉండగా ఉదయం 10, 11 గంటల నుంచి సుమారు నాలుగు గంటల వరకు రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి . ఒంటిగంట ప్రాంతంలో రాజంపేటలో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మార్చి ప్రారంభంలోనే ఎండలు తీవ్ర రూపం దాలిస్తే ఏప్రిల్, మే నెలలో ఇంకెలా ఉంటాయో అని ప్రజలు భయపడుతున్నారు. రోజు కూలి నాలి చేసుకునే భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు ఎండ వేడిమిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. రాజంపేట పట్టణంతో పాటు రాజంపేట మండల ప్రాంతంలోని గ్రామాల్లో ఎండలు తీవ్ర రూపం దాలుస్తూ ఇదే పరిస్థితి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటికి తోడు విద్యుత్ శాఖ అధికారులు కరెంటు కోతలు విధించడంతో ఇళ్లలోని ప్రజలు, ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.



# గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మార్చి 3న ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా పిల్లల చెవి ఇన్ఫెక్షన్ ను ఎలా నయం చేసుకోవచ్చు అనే విషయంపై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 3న ప్రపంచ వినికిడి దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రజలందరిలో వినికిడి పై అవగాహన కల్పించేందుకు ముఖ్యంగా చిన్నపిల్లలలో వచ్చే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన కల్పించేందుకు ఈరోజును జరుపుకుంటున్నామన్నారు. అందరికీ చెవి మరియు వినికిడి సంరక్షణను వాస్తవంగా మార్చడానికి ప్రజలందరూ శక్తివంతులు అవ్వాలి అనే థీమ్ తో ఈ సంవత్సరం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పిల్లలలో వచ్చే చెవి ఇన్ఫెక్షన్ ను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని, కేవలం ఈ ఎన్ టి వైద్యుని వద్ద మాత్రమే సంప్రదించాలని సూచించారు. సొంత వైద్యం చేయరాదని, ఆకుపసర లేదా నాటు వైద్యుల సలహాలు పాటించరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ, ఆ శాఖ సిబ్బంది, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత నిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

నడవలేని స్థితిలో వచ్చిన ఫిర్యాదారుల దగ్గరికి ఎస్పీ వెళ్ళి సమస్యపై ఆరా : మదనపల్లి మండలం కోళ్లబైలు గ్రామం నుండి వచ్చిన సలావుద్దీన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నడవలేని స్థితిలో ఉండగా తనను తీసుకొని తన కుటుంబ సభ్యులు ఎస్పీని కలిసేందుకు వచ్చారు. తను టీవీఎస్ లో వెళ్తుండగా ఎదురుగా బైక్ పై వస్తున్న వ్యక్తి డీ కొట్టగా తీవ్రగాయాలు అయినట్లు తనకు నష్టపరిహారము ఆసుపత్రి ఖర్చులు ఇప్పించేలా సహాయం చేయాలని ఎస్పీని వేడుకున్నారు. సలావుద్దీన్ సమస్యను పరిష్కరించాలని మదనపల్లి ఒకటో పట్టణ సీఐకి ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నందలూరు నాగిరెడ్డిపల్లి నుండి వచ్చిన హుస్సేన్ భాషకు కాలు విరగడంతో ఇబ్బంది పడుతూ ఉండగా తన దగ్గర వైద్యం కోసం దాచుకున్న డబ్బులను పరిచయస్తుడైన వ్యక్తి డబ్బులు తీసుకుని ఇవ్వడం లేదని, డబ్బులు ఇప్పించేలా న్యాయం చేయాలని ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేశాడు. హుస్సేన్ భాష సమస్యను పరిష్కరించాలని ఎస్పీ నందలూరు ఎస్ఐ కి ఆదేశాలు జారీ చేశారు.

ఫిర్యాదుదారులకు మజ్జిగ పంపిణీ : ఎండలు మొదలు కావడంతో ఫిర్యాదుదారులకు ఇబ్బందులు కలగకుండా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులుమజ్జిగపంపిణీ చేశారు. ఈ చర్య ద్వారా ఫిర్యాదు దారులకు ఎంతో ఉపశమనం కలిగింది. ప్రతి సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు ఫిర్యాదుదారులకు మజ్జిగ పంపిణీ చేయనున్నారు. వేసవిలో ప్రజలుఅప్రమత్తంగాఉండాలని,తగినజాగ్రత్తలుతీసుకోవాలని పోలీసులుసూచించారు. మజ్జిగపంపిణీకార్యక్రమంపట్ల ఫిర్యాదుదారులు హర్షంవ్యక్తంచేశారు. పోలీసులు తీసుకున్న చర్యలను అభినందించారు.

# నియోజవర్గ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షునిగా ఖాదర్ భాష



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు ఖాదర్ భాష రాజంపేట సభ్యులు అయినటువంటి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంద ర్భంగా రాజంపేట శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటుందని పార్టీ అభివృద్ధికి పాటు పడాలనికోరారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన వైసీపీ విభిన్న ప్రతిభావంతుల నియోజ కవర్గ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూనాకువైసీపీలో రాజకీయ అవకాశం కల్పించి నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నిర్వహి స్తానని ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డికి, శాసన సభ్యులు అమర్ నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు అమర్నాథ్,రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్,పుల్లంపేట అధ్యక్షులు సుబ్బనరసారెడ్డి, రాజంపేట విబ్రిన ప్రతిభావంతుల సేవా సంఘం సెక్రటరీ వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విభిన్నప్రతిభావంతులసంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. సోమ వారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ ఆపై తరగతులు చదువుతున్న ఆరు మంది విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. అలాగే జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి పథకం ద్వారా టెంట్ హౌస్ వ్యాపారంతో స్వయం ఉపాధి పొందుట కోసం షేక్ జిలానీ అను విభిన్న ప్రతిభావంతుడుకి మంజూరు చేసిన రూ. 5 లక్షల రుణం చెక్కును కూడా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవిభిన్నప్రతిభావంతుల విద్యాభివృద్ధి కోసం, స్వయం ఉపాధి కోసం వారి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది, లబ్దిదారుల తల్లిదండ్రులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహత రాష్ట్రంగా తీర్చి దిద్దుధాం

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్వాడి కేంద్రం మరియు పాఠశాల సంయుక్తంగా బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ వారోత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే ప్రతి ఒక్కరి చేత బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివరావు మరియు అంగన్వాడి కార్యకర్త వీణ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అందరి చేత బాల్యవాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుని శాంతకుమారి అంగనవాడి ఆయా రాధా గ్రామస్తులు పిల్లలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం పథకాలను గడపగడపకు తీసుకెళ్దాం



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఏకశిలా నగరం ఒంటిమిట్టలోని హరిత హెూటల్ నందు బిజెపి మండల విస్తృత కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు ఉత్తర రాజు భాను ప్రకాష్ రాజా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ విస్తృతస్థాయి మండల కార్యవర్గం శక్తి కేంద్ర ఇన్చార్జిలు నియమించుకొని కేంద్ర ప్రభుత్వం మరియు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అందరినీ భాగస్వామ్యం చేయాలని పథకం వచ్చిన వారికి ఇది కూటమిప్రభుత్వం పథకం అని చెప్పి రానివారికి వచ్చేటట్టు చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలో మీరందరూ భాగస్వామ్యం అయినందుకు గర్వించ దగ్గ విషయం ఆటో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రం 9 నెలల్లోనే కేంద్రం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని ముఖ్యంగా పోలవరానికి నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు అనేక జాతీయ రహదారులు కొత్త పరిశ్రమలు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడం జరిగిందని ఇలాగే రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందడానికి ఎక్కువ మంది యువతకు మహిళలకు ఉపాధి కల్పించడానికి అనేక రకాల కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది వాటన్నిటిని ప్రజలకు తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య, బిజెపి నాయకులు గురూజీ వర్మ సుబ్బారెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు : తహశీల్దార్ భాగ్యలత

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** అధికారుల విధులకు విఘాతం కలిగించేలా పదే పదే తప్పుడు అర్జీలను సమర్పించి బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు.సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో భాగంగా ప్రజల నుండి పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గోరాన్ చెరువు గ్రామం కుమ్మరపల్లెకు చెందిన అనిమేల నాగరాజు తమ భూ సమస్యను పరిష్కరించాలంటూ గతంలో అన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసుకోగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్ వెళ్లి సమస్యను పరిష్కరించారన్నారు.అయితే దారి విషయంలో ఫిర్యాదు దారుడికి అనుకూలంగా వ్యవహరించ లేదన్న కారణంగా రెవెన్యూ సిబ్బంది తనపై దాడి చేశారని,లంచం తీసుకున్నారని,పాస్ బుక్ లు ఇవ్వలేదని,తనపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ సిబ్బందిపై బెదిరింపు ధోరణినితో కక్షపూరితంగా ఆన్లైన్ లో ఏకంగా 213



ఫిర్యాదులు నమోదు చేశాడన్నారు. ఇప్పటికే పలుమార్లు గ్రామాన్ని సందర్శించి వారి భూ సమస్యను పరిష్కరించినప్పటికీ సదరు ఫిర్యాదు దారుడు మాత్రం అధికారుల విధులకు ఆటంకం కలిగించేలా తప్పుడు సమాచారంతో ఫిర్యాదులను పునరావృతం చేస్తున్నారన్నారు.తప్పుడు సమాచారంతోఉద్యోగులవిధులకుఆటంకంకలిగిస్తేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్ర మంలో ఆర్.ఐ బాలజీ,వీఆర్వోలు, సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు ప్రశ్నార్థకం చేసుకోవద్దు

రైల్వే కోడూరు పిఏ రేంజర్ శ్యాంసుందర్




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** సమాజంలోని వారు మానవ మనుగడను ప్రశ్నార్థకం చేసుకోకూడదని రైల్వేకోడూరు రేంజర్ పి ఏ శ్యాంసుందర్ అన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రైవేటు విజ్ డమ్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడను ప్రశ్నార్థకం చేసుకోకుండా ప్రతి ఒక్కరూ జీవించాలని ఆయన అన్నారు. అడవిలో అక్రమంగా ప్రవేశించడం నేరమని అక్కడ ఉన్న జంతువులకు స్వేచ్ఛ భంగం కలిగించడం వలన ఇటీవల ఐదు రోజుల క్రితం రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు ,కన్నె గుంట ఎస్టి కాలనీ వాసులు ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం విధితమేనని ఆయన అన్నారు. అడవిలో జంతువులను అక్రమమైన పనులు చేస్తే ఇటువంటి ప్రాణహాని జరిగే ప్రమాదాలు ఉన్నాయని ఆయన అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అటవీ సంపదను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అలా కాకుండా అడవిని నాశనం చేసుకుంటే పకృతి వైపరీత్యాలు జరుగుతాయి. అతివృష్టి అనావృష్టి ఏర్పడుతుందని కోడూరు రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు . వాటి వల్ల ప్రపంచ వన్యప్రాణులు దినోత్సవం గా ప్రజలు పై విషయాలనుతెలుసుకోవచ్చనిఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ గురవయ్య ఎఫ్‌బిఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతరిస్తున్న వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

– జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్




**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** అంతరిస్తున్న వన్యప్రాణులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ అన్నారు.సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాయల్పాడు మండలం గండబోయినపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న జంతువులు, మొక్కలపైన అవగాహన పెంచడానికి, వాటిని రక్షించడానికి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం మన మాతృభూమి,ప్రకృతి,మరియు జీవవైవిధ్యాన్ని సంరక్షించే బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. ఒకప్పుడు విశాలంగా, ఎక్కడ చూసినా పచ్చదనంతో కళకళలాడే అడవులు మానవ తప్పిదాల వలన కుచించుకుపోయి ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయ న్నారు. జనాభాపెరగడం వలన అడవులు తగ్గిపోవడం,కాలుష్యం పెరగడంతో వన్యప్రాణులకు తావులేక వాతావరణ మార్పులు జరిగి జీవజాతులు రోజురోజుకీతగ్గిపోతున్నాయన్నారు.జింకలు,నెమళ్లు,పులులు, ఏనుగులు పలు రకాల పక్షులను చంపడం ద్వారా వాటి జాతి అంతరించి పోయే ప్రమాదం ఉందన్నారు.అడవులను సంరక్షించడం, వన్యప్రాణులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతనన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెడ్డి మోహన్,ఉపాధ్యాయులు మురళి, శ్రీకాంత్,కిషోర్,ఉషారాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత స్మశాన వాటిక దారి ఏటు..?

– నివాస గృహాలుకు దారి లేక ఇబ్బందులు

– ప్రమాదం జరిగితే అబులెన్స్‌కు వచ్చేందు దారి లేదు



తహశీల్దార్ కి వినతిపత్రం ఇస్తున్న సామ్రాజ్

**నందలూరు మేజర్ న్యూస్:**
నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధి లో గల అరవపల్లి క్రీడా మైదనం వెనుక ఉన్న దళిత స్మశాన వాటికకు దారి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు అని స్వర్ణాంధ్ర మదర్ లాండ్ స్కౌట్ గ్రూప్ అధ్యక్షుడు వేపగుంట సాంరాజ్ సోమవారం మండల తహసీల్దార్ పుల్లా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామ్రాజ్ మాట్లాడుతూ 1980 నుండి అక్కడ దళితులు స్మశాన వాటిక వాడుకుంటున్నారని దానికి దారి గ్రౌండ్ పక్కన నుంచి పోయేందుకు ఉండగా ప్రస్తుతం ఆ దారిని కబ్జాచేసిఇంటి నిర్మాణం చేపట్టారని అన్నారు. అందువల్ల ఈ దారి గుండా వాహ నాలు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఆయన అన్నారు. ఈ విషయం గురించి నేను జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్‌కి అర్జీలు ఇవ్వడం జరిగింది అని వాటిని పరిశీలించి గతంలో ఉన్న తహసిల్దార్‌కి అక్రమ కట్టడాలను తొలగించమని చెప్పిన ఆయన వాయిదాలు వేసుకుంటూ కాలం గడిపి బదిలీపై వెళ్లారని సామ్రాజ్ తెలిపారు . పై విషయాలు పూర్తిగా విన్న ప్రస్తుత తహసిల్దార్ పుల్లారెడ్డి దీనిపై నేనువిచారణజరిపితగు చర్యలు తీసుకుంటానని ఆయనకు హామీ ఇవ్వడం జరిగింది.



ఆక్రమణకు గురైన రోడ్డు (ఫైల్ ఫోటో)

# విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

**గాలివీడు,మేజర్ న్యూస్ :** చెట్టు కొమ్మ విరిగి పడిన ఘటనలో స్కూల్ విద్యార్థులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత కథనం మేరకు మండలపరిధి వెలిగల్లులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8.40 గంటల ప్రాంతంలో విద్యార్థులు ప్రార్థన చెయ్యడానికి పాఠశాల మైదానంలో ఉన్న చెట్ల క్రింద నిల్చున్నారు.అయితే అక్కడే ఎత్తుగాఉన్నసుంకేసులచెట్టుకు ఉన్న పెలుసు బారినబలమైన కొమ్మ ఒకటి ప్రమాదవశాత్తు విరిగి పడటంతో ఒక్క సారిగా విద్యార్థులు ఉలిక్కి పడ్డారు. ఈఘటనలో ఇద్దరు నాలుగవతరగతి చదువుతున్న విద్యార్థినులకు స్వల్పంగా రెమ్మలు తాకడంతో చర్మంపై గీ



చులుపడ్డాయని,వెంటనేప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించామన్నారు. అదృష్టవ శాత్తూ విద్యార్థులకు పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

# పలు ప్రాంతాల్లో పశు వైద్య శిబిరం

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :**
రాజంపేట పట్టణ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో పశువులకు పశు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాజంపేట డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో రాజంపేట మండలం పెద్ద కారంపల్లి, మందరం, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ పశు వైద్య నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధకటేకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతలను పార్టీ రైతులకు వివరించారు. అనంతరం సహాయ సంచాలకులు పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ కె ప్రతాప్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలను నాలుగు నుండి ఎనిమిది నెలల పేయ దూడలు, ఆవులు లేదా గేదెలలో వేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 186 గాలికొంటు వ్యాధి టీకాలను, 10 బ్రుసెల్లోసిస్ టీకాలను పశువులకు వేశారు. ఈ కార్యక్రమంలో హత్యరాల పశువైద్యాధికారిని డాక్టర్ కే భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం వరదయ్య, ఎల్ ఎస్ ఏపీ బసవరాజు, ఏహెచ్ఏ రాజేంద్ర, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ప్రముఖ శ్రీనాథ్ రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు పట్టణం కోటపల్లి శివారు రోజా ఫ్లాట్స్ లో నూతన సిసి రోడ్లు పనులు ప్రారంభించిన టిడిపి ప్రముఖనేత, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి.10 లక్షల వ్యయంతో 200 మీటర్లు సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. పీలేరు పట్టణ అభివృద్ధికి మౌలిక వసతులు, మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సివి రెడ్డి, గుర్రం నరేష్ రెడ్డి, షామియాన జయన్న, నగేష్, హనీఫ్, హబీబ్, షరీఫ్, తుపాకుల హరి, మునిరాజా, తుపాకుల బాబు, రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు



**గాలివీడు, మేజర్ న్యూస్ :** ఆకతాయలు పెట్టిన అగ్నికి మామిడి చెట్లు ఆహుతి అయ్యాయి. బాధితుని కథన మేరకు వివరాలలోకి వెళితే నూలివీడు పంచాయతీ శ్రీనివాసపురంకుచెందిన పోలా శ్రీనివాసులు పల్లి కు సమీపంలో మామిడి చెట్లను పోషిం చాడు. సోమవారం మధ్యాహ్నం ఎవరోగుర్తు తెలియని వ్యక్తులు సమీపంలోని గుట్టకు నిప్పుపెట్టడంతో అగ్గి అక్కడినుంచి వ్యాపించి మామిడి తోటకు అంటుకొని అందులోని దాదాపుగా 40 వరకు చెట్లు కాలిపోయినట్లు బాధితుడు పేర్కొన్నారు. చెట్లకు 10 సంవత్సరాలకు పైబడి వయస్సు కలదని మామిడి చెట్లను బతికించు కోవడానికి వేలు ఖర్చుపెట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశానని తెలిపారు. బాగా పూతకు వచ్చిన దశలో నిప్పు పెట్టడంతో మొత్తం చెట్ల అన్ని కాలిపోయాయని వా పోయారు. అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అందజేయాలని ఆయన కోరారు.

## మార్కెట్ కమిటీ,సింగల్ విండో అధ్యక్ష పదవులకు పేర్లు ప్రతిపాదన

**- పెద్దమండ్యం మండల టిడిపి అధ్యక్షులు జిట్టా వెంకటరమణ వెల్లడి**

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,ములకలచెరువు మార్కెట్ కమిటీ చైర్మన్,పెద్దమండ్యం సింగల్ విండో చైర్మన్ పదవులకు పార్టీకి నిస్వార్ధసేవలు అందించిన వారి పేర్లను ప్రతిపాదించినట్లు పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణతెలిపారు.సోమవారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజర య్యారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జోన్ -4 అధ్యక్షుడు దీపక్ రెడ్డి తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ కు నియోజక వర్గంలోని అన్నిమండలాల్లో సింగల్ విండో, మార్కెట్ కమిటీ,ఆలయాల కమిటీలను నియమించుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలిపారన్నారు. దీంతో శంకర్ యాదవ్ సూచనల మేరకు మండలంలోని నాయకులు,కార్యకర్తల అభి ప్రాయంతో కమిటీల అధ్యక్షులు ఎంపిక చేయడం జరిగిందన్నారు.టిడిపి అధిష్టానం, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ సూచనలు మేరకు పనిచేసి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.




## అన్నదాత సుఖీభవ నిధులను వెంటనే విడుదల చేయాలి

- రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి
- మార్చి 10న రాయచోటిలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు రాజేష్ పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ నిధులను వెంటనే విడుదల చేయాలని,రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని,అన్నదాతల సమస్యల పరిష్కరించాలని మార్చి 10న అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు రాజేష్ పిలుపు నిచ్చారు.సోమవారం మండలంలోని గోళ్లపల్లి,కోటావూరు పంచాయ తీలలో రైతులకు ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం 20,000 రూపాయలు రైతుల ఖాతాలలో వేయాలి .టమోటా,వేరుశనగ,కంది,ఉలవలు,జొన్న,మొక్కజొన్న వంటి అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయాలి.మార్కెట్లో వ్యాపారుల మోసాలను అరికట్టాలి. ముదివేడు రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీ తక్షణం అమలు చేయాలి.మామిడి, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు ప్రభుత్వ మద్దతుతో గిట్టుబాటు ధరలు అమలు చేయాలి,మార్కెట్ సౌకర్యం కల్పించాలి.గ్రామాలలో ఉన్న భూమి సంబంధమైన రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.పేదరైతుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ,బంజరు భూములకు రైతులకు పట్టాలు ఇవ్వాలి.హంద్రీ-నీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి.అన్నమయ్య,ఫింఛ ప్రాజెక్టులను నిర్మించాలి.పంట కాలువలు పూర్తి చేయాలి.పాల రైతులకు లీటరుకు 10 రూపాయలు అదనంగా బోనస్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. అదే విధంగా రాయచోటిలో తలపెట్టిన మహా ధర్నాకు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బి. కొత్తకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆర్.దిలిప్ కుమార్ నాయిక్



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శంకరయ్య రిటైర్డ్ అవడంతో ఆయన స్థానంలో తంబళ్లపల్లె లో ఈ.వో.పి.ఆర్.డి గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ కుమార్ నాయక్ ని ఎంపీడీవోగా బి.కొత్తకోట మండల ఎంపీడీవోగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తరం జారీ చేయడంతో సోమవారం బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ బాధ్యతలు చేపట్టడంతో వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ, వైసిపి తంబళ్లపల్లె నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, మండలవిద్యాశాఖ అధికారులు ఆర్.రెడ్డి శేఖర్,డి. భీమేశ్వర చారి మరియు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వుబెదుల్లా,నరసింహులు, ఆదినారాయణ,శుభాకాంక్షలు తెలిపారు.

## అనంతపురం గంగమ్మ జాతర హుండీ ఆదాయం 15 లక్షలు



**లక్కిరెడ్డిపల్లి, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డీపల్లి మండలము అనంతపురము.గ్రామంవెలసిన అనంతపురం గంగమ్మ జాతర ఈ నెల ఒకటి రెండు తేదీల్లో జాతరకు సంబంధించి సేవా టికెట్లు ద్వారా 6.55.775.00.రూపాయలు శాశ్వత హుండీల ద్వారా 4,67.260.00. మరియు తాత్కాలిక బట్టలుహుండీడల ద్వారా రూ .419752.00. మొత్తము 15.43. 302.00.లు ఆదాయం వచ్చినట్లు ఈవో కే శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమంలో శివయ్య ఇన్స్పెక్టర్ దేవదాయశాఖ ఎస్. శివయ్యవారిసిబ్బంది మరియు సేవా బృందం వారు అర్చకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**కలికిరి మేజర్ న్యూస్ :** మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై మార్చి మూడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు సామాజిక తనఖీ నిర్వహించబడునని ఎంపీడీఓ భానుమూర్తి రావు తెలిపారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకూ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఈ తనిఖీ జరుగుతుందన్నారు. మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు పారపట్ల, పల్లవోలు , 3తేదీ నుంచి ఆరవ తేదీ వరకు పత్తేగడ, టీ సంద్ర వారిపల్లి, 7,8 తేదీలలో గుట్ట పాలెం, చీకటి పల్లి, గుండ్లూరు, 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మర్రికుంటపల్లి, 9,10 తేదీలలో మహల్, 9 నుంచి 11వ తేదీ వరకు మేడికుర్తి, 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కలికిరిలో, 11 12 తేదీలలో మునోళ్ళపల్లి, 12 13వ తేదీలలో మొరం కింద పల్లి,అద్దవారిపల్లి, సచివాలయాలలో తనిఖీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు హాజరై నిష్పక్షపాతంగా ఆడిట్ కు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఐడిబిఐ బ్యాంక్ సహకారం

**- సిఎస్ఆర్ నిధులతో 5 పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ - ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ టి.కోటేశ్వరరావు వెల్లడి**







**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిటియం రోడ్డులోని ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోసియల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో 5 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లను సోమవారం అందించారు.ఈ సందర్భంగా బాంక్ మేనేజర్ టి.కోటేశ్వర రావు మాట్లాడుతూ తమ బ్యాంక్ వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవారంగంలో కూడా ముందుంటుందన్నారు.ప్రభుత్వ పాఠ శాలను బలోపేతం చేసేందుకు తమ సంస్థ ఆదేశాల ప్రకారం పట్టణంలోని బాపూజీ హైస్కూల్,బాలాజీ నగర్ యంపియూపీ ప్రభుత్వ పాఠశాల,కొత్తిండ్లు యంపియూపి స్కూల్,బసినికొండ జెడ్పీ స్కూల్,వలసపల్లి యంపియుపి పాఠశాలలకు 1.50 లక్షల రూపాయలతో కంప్యూటర్లను అందించామ న్నారు.అనంతరం యంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవరమైన అన్ని సౌకర్యాలుక్షల్పిస్తున్నవీటినిఉపయోగిం చుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి,బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఏ.శివకృష్ణ,సిబ్బంది కృష్ణప్ప ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

FEBRUARY 2025

**బయో ఆసియా-2025 సదస్సు**

- సరికొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు ఉద్దేశించిన అంతర్జాతీయ వేదిక 'బయో ఆసియా-2025' హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈ నెల 25, 26 తేదీల్లో జరగనుంది.
- తెలంగాణ ప్రభుత్వం రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు దాదాపు 50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధులు హాజరవుతారు.
- సదస్సులో ప్రధానంగా జీవవైద్య(లైఫ్ సైన్సెస్), ఆరోగ్యం(హెల్త్ కేర్), ఔషధ(ఫార్మా) రంగాల్లో పురోభివృద్ధిపై ఇష్టాగోష్ఠిలు జరగనున్నాయి..
- ఆరోగ్య రంగంలో ఏఐతో వచ్చిన మార్పులు, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తును నిర్దేశించే కొత్త ఆవిష్కరణలు, గ్లోబల్ బయో ఎకానమీ బలోపేతం, ఆయా రంగాల్లో పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు ఔత్సాహిక సంస్థలు, నిపుణులను బయో ఆసియా సదస్సు ప్రోత్సహిస్తుంది. బయో ఫార్మాస్యూటికల్స్, డిజిటల్ హెల్త్, వైద్య పరికరాలు, అధునాతన చికిత్స విధానాలు, అత్యాధునిక వైద్యం, ఆరోగ్య సంరక్షణ విధానాలు, వాటి పురోభివృద్ధిపై చర్చిస్తారు.

**దేశీయ పర్యాటకుల ఆకర్షణలో- ఏపీది 4వ స్థానం**

- 2023లో రాష్ట్రంలో 25.47 కోట్ల మంది పర్యటించారని 2023 ఏడాది గణాంకాలలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న మొదటి పది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది
- మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ ఉండగా రెండో స్థానంలో తమిళనాడు, మూడో స్థానంలో కర్ణాటక, ఐదో స్థానంలో రాజస్థాన్ ఉన్నాయి.
- 2022తో పోలిస్తే 2023లో ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ పర్యాటకుల సంఖ్య పెరిగింది. దీని ప్రకారం.. 2022లో 19.27 కోట్ల మంది రాష్ట్రంలో పర్యటించగా 2023లో 25.47 కోట్ల మంది పర్యటించారు.
- 2022 కన్నా 2023లో 6.2 కోట్ల మంది పెరిగారు. ఇక 2023లో దేశీయ పర్యాటకులను ఆకర్షించిన టాప్ పది రాష్ట్రాల్లోనే 86.11 శాతం మంది ఉండగా మిగతా రాష్ట్రాల్లో కేవలం 13.89 శాతమే ఉన్నట్లు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- నోట్:2023లో దేశీయ పర్యాటకులను ఆకర్షించిన టాప్ పది రాష్ట్రాల్లో గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, బిహార్ కూడా ఉన్నాయి




**మారిషస్ స్వాతంత్ర్య వేడుకలకు ప్రధాని మోదీ**

- మార్చి 12వ తేదీన జరిగే మారిషస్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రధాని మోదీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు.
- మారిషస్ ప్రధానమంత్రి రాం గులామ్ జాతీయ అసెంబ్లీలో ఈ విషయం ప్రకటించారు.
- మారిషస్ 57వ స్వాతంత్ర్య దినం సందర్భంగా జరిగే జాతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ అదేశంలో పర్యటించనున్నారు.

**కమలా హారిస్ కు ప్రతిష్మాత్మక పురస్కారం**

- అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రతిష్మాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. '
- నేషనల్ అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్ (ఎన్ఏఏసీపీ) ఇచ్చే ఛైర్మన్స్ అవార్డును లాస్ ఏంజెలిస్‌లో ఆమె స్వీకరించారు.

**ఢిల్లీలో ఐరాస మహిళా శాంతి పరిరక్షకుల సదస్సు**

- ఐరాస సంస్థల్లో సేవలు అందిస్తున్న మహిళా శాంతి పరిరక్షకుల సేవలను ప్రస్తుతించడమే లక్ష్యంగా ఢిల్లీలో ఫిబ్రవరి24, 25, తేదీలోఈ సదస్సు జరగనుంది.
- దక్షిణార్థ గోళం నుంచి ఐరాసకు బలగాలను సమకూర్చుతున్న 35 దేశాలకు చెందిన మహిళా శాంతి పరిరక్షకులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.
- భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ కీలకోపన్యాసం చేస్తారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కేంద్రం(సీయూఎన్పీకే), భారత రక్షణ మంత్రిత్వ శాఖల సహకారంతో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఈఏ) ఈ సదస్సు నిర్వహిస్తోంది..

**ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శిగా శక్తికాంత దాస్**

- ప్రధాని మోదీ రెండో ముఖ్య కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్, 1980వ బ్యాచ్ తమిళనాడు కేడర్ ఐఏఎస్‌అధికారి శక్తికాంత్ దాస్ నియమితులయ్యారు.
- ప్రస్తుతం ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శిగా పి.కె.మిశ్రా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు అదనంగా శక్తికాంత దాస్ సేవలందిస్తారు. వీరిద్దరూ ప్రధాన మంత్రి కార్యాలయ పరిపాలనా వ్యవహారాలను చూస్తారు.
- నోట్:శక్తికాంత దాస్ పెద్దనోట్ల రద్దు సమయంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేశారు.
- తర్వాత 15వ ఆర్థిక సంఘం సభ్యుడిగా, జీ20లో భారత్ తరపున షెర్పాగా సేవలందించారు.
- 2018 డిసెంబరు 12 నుంచి 2024 డిసెంబరు 10 వరకు ఆర్బీఐ గవర్నర్ గా పనిచేశారు..

**టైమ్ 'విమెన్ ఆఫ్ ది ఇయర్' జాబితాలో భారత మహిళ**

- మెరుగైన సమాజం కోసం కృషి చేస్తున్న అసాధారణ నాయకులను గౌరవించేందుకు టైమ్ మ్యాగజైన్ ఈ ఏడాది ఎంపిక చేసిన 'విమెన్ ఆఫ్ ది ఇయర్-2025' జాబితాలో భారతీయ జీవ శాస్త్రవేత్త, వన్యప్రాణి సంరక్షకురాలు పూర్ణిమా దేవి బర్మన్ చోటు పొందారు.
- 13 మంది మహిళలతో టైమ్ మ్యాగజైన్ ఈ జాబితా రూపొందించగా, అందులో పూర్ణిమాదేవి ఒక్కరే భారతీయ మహిళ కావడం విశేషం.

నోట్: అస్సాంలో గ్రేటర్ అడ్జంటర్ అనే జాతి కొంగల సంరక్షణకు పూర్ణిమ ఎంతో కృషి చేశారు..

N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle



## బ్యాంక్ ఆఫ్ బరోడాలో 518 పోస్టుల భర్తీ

బ్యాంక్ ఆఫ్ బరోడా రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 518 ఖాళీలను భర్తీ చేయనుంది. పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 11 దరఖాస్తులకు చివరితేది. అభ్యర్థులు నోటిఫికేషన్ చెక్ చేసుకోవడానికి, పూర్తి వివరాలు తెలుసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://www.bankof baro da.inచూడొచ్చు.

**భర్తీ చేయనున్న పోస్టులు :**
సీనియర్ మేనేజర్, మేనేజర్- డెవలపర్ ఫుల్‌స్టాక్, ఆఫీస్- డెవలపర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్- క్లౌడ్ ఇంజినీర్, ఆఫీసర్- ఏఐ ఇంజినీర్, మేనేజర్- ఏఐ ఇంజినీర్, సీనియర్ మేనేజర్ ఏఐ ఇంజినీర్, ఆఫీసర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్-నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్ మేనేజర్ డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్ తదితర పోస్టులు ఉన్నాయి.

**ముఖ్యమైన సమాచారం :**
**మొత్తం ఖాళీల సంఖ్య: 518**
**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
**వయోపరిమితి:** పోస్ట్ గ్రేడ్- ఎంఎంజీ/ ఎస్-3 పోస్టులకు 27 నుంచి 37 ఏళ్లు, ఎంఎంజీ/ ఎస్-2 పోస్టులకు 24 నుంచి 34 ఏళ్లు, జేఎంజీ/ ఎస్-1 పోస్టులకు 22 నుంచి 32 ఏళ్లు, ఎస్ఎంజీ/ ఎస్-4 పోస్టులకు 33 నుంచి 43 ఏళ్లు ఉండాలి.
**జీతం:** నెలకు పోస్ట్ గ్రేడ్- జేఎంజీ/ ఎస్-1 పోస్టులకు రూ.48,480, ఎంఎంజీ/ ఎస్-2 పోస్టులకు రూ.64, 820, ఎంఎంజీ/ ఎస్-3 పోస్టులకు రూ.85,920, ఎస్ఎంజీ/ ఎస్-4 పోస్టులకు రూ.1,02,300 ఉంటుంది.
**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.
**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.600, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ. 100.
**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 11, 2025

## యూనియన్ బ్యాంక్‌లో 2691 ఖాళీలు..

ముంబైలోని యూనియన్ బ్యాంక్ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకీ దరఖాస్తులు కోరుతోంది. ఈ ప్రకటన ద్వారా 2691 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 5 దరఖాస్తులకు చివరితేదీగా నిర్ణయించారు. అభ్యర్థులు నోటిఫికేషన్, పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

అప్రెంటిస్ ఖాళీలు : 2691
**రాష్ట్రాల వారిగా అప్రెంటిస్ ఖాళీలు :**
తెలంగాణ- 304
ఆంధ్రప్రదేశ్- 549
కర్ణాటక- 305
తమిళనాడు- 122
కేరళ- 118
ఒడిశా- 53
మహారాష్ట్ర- 296



ఇతర ముఖ్యమైన సమాచారం :
**అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీలో ఉత్తీర్ణత ఉండాలి.
**వయోపరిమితి:** 2025 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి 20 నుంచి 28 ఏళ్లు ఉండాలి. రిజర్వేషన్ల ఆధారంగా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
**స్టైపెండ్:** ఎంపికైన వారికి నెలకు రూ.15,000 ఉంటుంది.
**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
**ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఈ ఖాళీలకు ఎంపిక చేయనున్నారు.
**దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 5, 2025

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల ఫలితాలు**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 2024-25 సబ్-ఇన్స్పెక్టర్ ఇన్ ఢిల్లీ పోలీస్, CAPF పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను SSC అధికారిక వెబ్‌సైట్ www.ssc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

**ఫలితాల వివరాలు**

ఫలితాల ప్రకారం SSC CPO PET/PST 2024 రౌండ్‌లో 85,614 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు చేయబడ్డారు. వీరిలో మొత్తం 24,190 మంది అభ్యర్థులు తదుపరి రౌండ్‌కి అర్హత సాధించారు. ఇప్పటి వరకు అర్హత సాధించిన అభ్యర్థులలో 1,954 మంది మహిళలు, 22,236 మంది పురుషులు ఉన్నారు. 59 మంది అభ్యర్థుల ఫలితాలు విత్‌హెల్డ్‌లో ఉన్నాయి.

# చిట్వేలి బాలాజీ ట్రేడర్స్‌లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు

– అందుబాటులో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన సేంద్రీయ వస్తువులు లభ్యం




**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉన్నత చదువులు చదువుకొని ఒక స్థాయికి చేరిన తర్వాత తను చదువుకున్న ప్రాంతాలలో తన పుట్టిన ప్రదేశానికి ఎంతో కొంత సహాయం చేయాలనే సంకల్పం కొద్ది మందిలో ఉంటుంది అలాంటి కోవకు చెందిన పెనగలూరు మండలం వెలగచర్ల గ్రామానికి చెందిన వేణుగోపాల్ తండ్రి కీర్తిచేసులైన సుబ్బన్న తల్లి లక్ష్మమ్మలకు జన్మించాడుఎంఎస్సీ పిహెచ్డి చదువుకొని హైదరాబాదులో స్థిరపడ్డాడు తను చిన్ననాడు పుట్టిన చదువుకున్న ప్రదేశాలలో ఎక్కువగా వ్యవసాయ రంగం పైన ఆధారపడుతూ జీవనోపాధి సాగిస్తున్న కుటుంబాలు ఎక్కువ స్థాయిలో ఉండడంతో ఆ ప్రదేశంలో వీలైనంత తక్కువ ధరలకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు అందించాలని లక్ష్యంతో చిట్వేలులో బాలాజీ ట్రేడర్స్ ను ఆలీ హాస్పిటల్ ప్రక్కన స్థాపించి అన్ని రకాల వస్తువులనుఅందుబాటులో ఉంచారు రైతులు వాడే కత్తులు, కొడవళ్ళు ,పారలు ,పోలికలు, పూల కుండీలు, డ్రమ్ములు ,కొమ్మలు కట్ చేసుకునేటువంటి యంత్రాలు ప్రతి రకం వ్యవసాయపనిముట్లుఅందుబాటులో ఉన్నాయిఅలాగేఅన్ని రకాల రసాయనక ఎరువులు సేంద్రియ ఎరువులు క్రిమి సంహారక మందులు కావాలి అంటే బాలాజీ ట్రేడర్స్ కి వెళ్ళాలి అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తూ తనదైన శైలిలో ఈ ప్రాంత వాసులకు ఏదో ఒకరకంగా సహాయం చేయాలనిఆలోచించడంచాలా మంచి పరిణామం వేప పిండి కానుగా పిండి ఆముదం పిండి వేప నూనె ఇలాంటివి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా మంచి పరిణామం అలాగే వ్యవసాయదారులనుప్రకృతివ్యవసాయంవైపు ప్రోత్సహించడం కూడా ప్రస్తుత రోజులలో ఎంతో మంచిపరినామముఅనేక అంత ర్జాతీయ సంస్థలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అనేకసందర్భాలలోఅభిప్రాయాలను వెల్లడిస్తున్నాయిఇందుకుఅనుగుణంగా చిట్వేలలోబాలాజీట్రేడర్స్‌లో అందు బాటులో ఉంచడం ప్రజలకు చాలా మంచి సౌక ర్యం అని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు



# తంబళ్లపల్లెలో టిడిపిని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్న జయచంద్రా రెడ్డి


– నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి కితాబు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఇంఛార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తున్నారని నియోజ కవర్గం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి కితాబునిచ్చారు. సోమవారం మొలకల చెరువులో దాసరిపల్లి జయచంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి పూలమాలలు,శాలువాలతో సన్మానించి జయచంద్రారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో తంబళ్లపల్లె టిడిపిఇన్చార్జిగాసీఎం చంద్రబాబు నాయుడు జయచంద్రా రెడ్డిని ప్రకటించారన్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం కలిగిందన్నారు. తెలుగుదేశంపార్టీ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రజలందరికీ నిస్వార్ధంగా అంద జేస్తున్నార న్నారు. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడుతో కలిసి పార్టీని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. వీరికాంబినేషనులో నియోజక వర్గంలోపార్టీ బలమైన శక్తిగా రూపొందడమే కాకుండా, నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ పుట్టినరోజు వేడుకలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూర్ రెడ్ వుడ్ పార్కు నందు సీనియర్ జర్నలిస్ట్ జివిఆర్ సెవెన్ స్టాఫ్ రిపోర్టర్ మరి రెడ్డయ్య పుట్టినరోజు వేడుకలను పాత్రికేయులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రింటింగ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులంతా కేక్ కట్ చేసి పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ మర్రి రెడ్డయ్య మాట్లాడుతూ పుట్టిన రోజుకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు అందరికీ, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, అన్ని రంగాల్లో పనిచేసిన వారికి కచ్చితంగా జీతాలుఉంటాయనిఅన్నారుప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ ప్రతినిత్యం ఎప్పుడు ఎటువంటి సంఘటన జరిగిన పాత్రికేయులు అక్కడికి చేరుకుని నలుమూలలో సమాచారాన్ని సేకరించి సమాజానికి తెలియజేయడంలో పాత్రికేయలంతా త్యాగపూరితంగా శ్రమించడం జరుగుతుందన్నారు పాత్రికేయులు సొంత నిధులతో ఆయా ప్రాంతాలకు వెళ్లి ఎంత సమయమైనా హెచ్చించి పూర్తి సమాచారాన్ని సేకరించడంలో న్యూస్ కవర్ చేయాల్సి ఉంటుందని ఉందని సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన పాత్రికేయుల సమస్యలు మాత్రం తీరడం లేదన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ద కాలంగా పాత్రికేయ మిత్రులు సొంత ఇంటికి కూడా నోచుకోలేదని ఈ సందర్భంగా తెలియజేశారు త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పాత్రికేయుల సంక్షేమ అభివృద్ధికి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పాత్రికేయ మిత్రులందరికీ ఇంటి స్థలాలు



జర్నలిస్ట్ కాలనీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు, అంతేకాకుండా ఎప్పుడు ఏ సమస్యలు వచ్చినా ప్రతి పార్టీకి వాళ్ల వాళ్ల పార్టీ నాయకులు అధినాయకుల సహాయ సహకారాలు ఉంటాయని పాత్రికేయుల పిల్లలకి పాత్రికేయులకి అనారోగ్య సమస్యలు తలెత్తితే ఎవరు పట్టించుకునే పాపాన పోలేదని త్వరలోనే పాత్రికేయులకు భరోసా ఇచ్చే విధంగా పాత్రికేయుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి చర్యలు చేపట్టే విధంగా అగ్ర నేతల దృష్టికి తీసుకువెళ్లి తెలియజేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎ పి జె ఎఫ్ ఫోరం కన్వీనర్ డాక్టర్ బియ్యాల రమణ, సీనియర్ జర్నలిస్ట్ బైసాని కిరణ్ కుమార్, రెడ్డయ్య ,పులి వెంకటేష్ వరుణ్ కుమార్, ప్రసాద్, మహేష్ హరి గొంజిపల్లి తుంగ భాస్కరరావు, జనసేన నాయకులు అంకి శెట్టి మని, నగిరిపాటి మహేష్ పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# శిధిలావస్థకు చేరుకుంటున్న సచివాలయం



**పెనగలూరు, మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలంలోని ఓబిలి పంచాయతీకి సంబం ధించిన ఓబిలి గ్రామ సచివాలయం పనులు పూర్తిచేసుకుని ఏడాదికావస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోకపోగా కంప మరియు పిచ్చి చెట్లతో నిండిపోయి మరుగున పడిపోయిందని పంచాయతీ పెద్ద మనుషులు మరియు పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. ఇదే విషయమై కాంట్రాక్టర్లను ప్రశ్నించగా సచివాలయం పనులన్నీ పూర్తి చేసిసంవత్సరం కావస్తున్న మాకు కొంతమేర బిల్లులుకి సంబంధించి కొంత మొత్తం రావలసిఉందనిసచివాలయం ప్రారంభోత్సవానికి పూనుకున్నట్లయితే మాకు రావలసిన మొత్తం ఇవ్వవలసి వస్తుందని ఎవరూ కూడా పట్టించుకోవడంలేదని తెలియజేస్తున్నారు. ఈ ఒక్క సచివాలయమే కాదు మండలంలో ఇంకా కొన్ని సచివాలయాల పరిస్థితి ఇదేవిధంగా ఉందని తెలియపరిచారు. సచివాలయాలకు సంబంధించిన కాంట్రాక్టర్లు సచివాలయ నిర్మాణం కోసం అని చాలామంది కొంతమేర అమౌంట్ మొత్తాన్ని బయటనుంచి వడ్డీలకు తెచ్చి పెట్టామని బిల్లులకు సంబంధించిన మొత్తం అమౌంటు రాకపోయేసరికి నెల నెల వడ్డీలకే పరిమితమై కడుతున్నామని తెలియజేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం అందరినీ దృష్టిలో పెట్టుకుని సచివాలయాలు ప్రారంభోత్సవానికి వీలయ్యేలా చూడమని పంచాయతీ ప్రజలు వాపోతున్నారు.

# వన్యప్రాణులను రక్షించి అడవులను కాపాడాలి




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు స్థానిక కొత్త బజార్‌లో వన్యప్రాణుల సంరక్షణ వన్యప్రాణులను రక్షించి అడవులను కాపాడాలని రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలోప్రపంచవన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నందు విస్డం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు హై స్కూల్ వద్ద నుండి టోల్గేట్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అడవులను కాపాడాలని వన్యప్రాణులను రక్షించాలని

## విస్డం హై స్కూల్ విద్యార్థులచే అవగాహన ర్యాలీ

అడవులకు నిప్పు పెట్టరాదని స్లొగన్స్ ఇస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గురువయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జనార్ధన్, పుల్లన్న, నాగేశ్వర్, దేవేంద్ర, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# సుండుపల్లిలో 10 లక్షల దారి దోపిడీ



**సుండుపల్లి,మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలో దారిలో కాపుకాచి అడ్డగించి 10 లక్షల రూపాయల డబ్బు అపహరించారని బాధితుడు వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. సుండుపల్లి నుండి తమ గ్రామానికి కుంటల ముందరకు వెళ్తుండగా గుర్రప్ప చెరువు వద్ద ముగ్గురు వ్యక్తులు అడ్డగించి తన వద్ద నుండి 10 లక్షల రూపాయలు దొంగలించారని వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని ఎస్సై ముత్యాల శ్రీనివాసులు విచారణ చేపట్టారు.